## అధ్యాయము 9

# ప్రతిష్ఠితము సమాప్తమాయెను

యాజకుల అభిషేకమును గూర్చిన కథ లేవీయకాండము 9లో ముగుస్తుంది. ఏడు దినముల వేడుక తరువాత, ప్రక్రియ ఎనిమిదవ రోజున యాజకులు ప్రత్యేకింపబడిన పనిని జరిగించుటతో ముగుస్తుంది: సమాజము యెదుట వారు కొన్ని బలులను అర్పించేవారు (9:1-21). తదుపరి అహరోను ప్రజలను ఆశీర్వదించి, అతడు మరియు మోషే ప్రత్యక్షగుడారములోకి వెళ్లేవారు. వారిద్దరు వెలుపలకు వచ్చినప్పుడు, ప్రజలను దీవించేవారు. దీని తరువాత, దేవుని మహిమ కనిపించేది, బలిపీఠముపై ఉన్నటువంటి అర్పణకు దేవుని అగ్ని కాల్చివేసేది (9:22-24). ఈ విధముగా, జరిగిన దానిని దేవుడు ఆమోదించేవాడు.

అధ్యాయము 9 ముగింపులో, ధర్మశాస్త్రము ఇవ్వబడింది, ప్రత్యక్షగుడారము నిర్మించబడెను, యాజకులు మరియు ప్రత్యక్షగుడారము ప్రతిష్ఠించబడెను, బలి అర్పణ ఆరంభించబడింది. ఇశ్రాయేలీయుల ఆత్మీయ మరియు ధార్మిక భవిష్యత్తు కొరకు ప్రతిదీ నియమించబడెను.

## ఎనిమిదవ దినమున అర్పించబడవలసిన అర్పణల సిద్ధపాటు

## (9:1-7)

ప్రతిష్ఠిత ప్రక్రియలో చివరి మెట్టు ఏదనగా ఎనిమిదవ దినమున దేవుడు నియమించిన అర్పణను చేయుట. ఈ అర్పణల అర్పించబడక మునుపు, యాజకులు ఏమి జరిగించాలో శిక్షణ పొందాలి మరియు బలి జంతువులను ప్రోగుచేయాలి. తదుపరి, ప్రతిష్ఠిత ప్రత్యక్షగుడారము నొద్ద అర్పించబడిన మొదటి అర్పణలను గూర్చి సమాజము సాక్ష్యమివ్వాలి.

### అహరోనుకు హెచ్చరికలు (9:1-4)

**[1]ఎనిమిదవదినమున మోషే అహరోనును అతని కుమారులను ఇశ్రాయేలీయుల పెద్దలను పిలిపించి [2]అహరోనుతో ఇట్లనెను - నీవు పాపపరిహారార్థబలిగా నిర్దోషమైన యొక కోడెదూడను, దహనబలిగా నిర్దోషమైన యొక పొట్టేలును యెహోవా సన్నిధికి తీసికొనిరమ్ము. [3]మరియు నీవు ఇశ్రాయేలీయులతో - మీరు యెహోవా సన్నిధిని బలినర్పించునట్లు పాపపరిహారార్థబలిగా నిర్దోషమైన మేకపిల్లను, దహనబలిగా నిర్దోషమైన యేడాది దూడను గొర్రెపిల్లను [4]సమాధాన బలిగా కోడెను పొట్టేలును నూనె**

**కలిపినా నైవేద్యమును తీసికొని రండి; నేడు యెహోవా మీకు కనబడును అని చెప్పుము.**

బలి అర్పణ పద్ధతిని ప్రారంభించుటకు, మొదట మోషే అహరోనుకు హెచ్చరికలను ఇచ్చెను.

**వచనము 1.** ఏడు రోజులవరకు అహరోను మరియు అతని కుమారులు ప్రత్యక్షగుడారములో ఉన్నారు. ప్రతిరోజు వారు లేవీయకాండము 8:14-29లో చెప్పబడిన బలులను అర్పించేవారు.[1] ఆ కాలము ముగిసిన తరువాత, యాజకులు తమ పనిని చేయుటకు సిద్ధముగా ఉంటారు. ఆ ఆరంభము ప్రత్యేకమైన వేడుకగా ఉంటుంది,[2] వేడుక ద్వార ముద్రించబడి ఇశ్రాయేలీయులందరి ద్వార సాక్ష్యముగా ఉంటుంది. అందువలన **మోషే అహరోనుతో మరియు అతని కుమారులతో** (ప్రజల నాయకులు) మాట్లాడి ఏమి జరుగబోతుందో అని వారి పాత్రలను గూర్చి హెచ్చరికలు ఇచ్చెను.

వ్యాఖ్యానకర్తలు ఈ ప్రక్రియకు మరియు లోక సృష్టికి మధ్య సమాంతరమును సూచించెను. ఏడు దినములలో దేవుని సృష్టి ముగించబడి దేవుని నియమముల ప్రకారము ఎనిమిదవ దినమున సృష్టి తన పనిని ప్రారంభించినట్లు,యాజకుల అభిషేకము ఏడు దినములు జరిగెను తదుపరిఎనిమిదవ దినమున యాజకులు దేవుని నియమముల ప్రకారము బలి అర్పణ కార్యము ప్రారంభించెను.

**వచనము 2. పాపపరిహారార్ధ బలిగా యొక కోడెదూడను, దహనబలిగా నిర్దోషమైన యొక పొట్టేలును** తీసుకొనివచ్చి అతనికి మరియు అతని కుమారులకు బదులుగా వాటిని అర్పించుమని మోషే **అహరోనుకు** చెప్పెను. పాపపరిహారార్ధమును గూర్చిన నియమాలు పాపపరిహారార్ధ బలిగా కోడెదూడను యాజకులకు అర్పించాలని చెప్పబడెను.[3]

**వచనములు 3, 4.** అప్పుడు మోషే **ఇశ్రాయేలీయులు ఏమి చేయాలో** వారికి హెచ్చరించెను. సమాజమంతటితో మాట్లాడుతూ వారి నాయకులను "పెద్దలు" అని సంబోధించెను (9:1). **పాపపరిహారార్ధబలిగా** ఒక జంతువును (**మగమేకపిల్లను**), **దహనబలిగా** రెండు జంతువులను (**యేడాది దూడను గొర్రెపిల్లను**[4]) **సమాధాన బలిగా** రెండు జంతువులను (**కోడెను పొట్టేలును**) తీసుకొనిరమ్మని వారితో చెప్పెను. అదనముగా, వారు **నూనె కలిపినా నైవేద్యమును** తీసుకొనిరావాలి. ఈ అర్పణలకు ఫలితముగా **యెహోవా** వారికి **కనబడును.** దేవుడు మోషే ద్వార ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ప్రజలను పురికొల్పడానికి ఆ వాగ్ధానం సహాయపడుతుంది.

## సమాజమంతటి యెదుట హెచ్చరికలు (9:5-7)

**[5]మోషే ఆజ్ఞాపించినవాటిని వారు ప్రత్యక్షపు గుడారము నెదుటికి తీసికొనివచ్చిరి, సమాజ మంతయు దగ్గరకు వచ్చి యెహోవా సన్నిధిని నిలువగా [6]మోషే - మీరు చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించినది ఇదే; అట్లు చేయుడి. అప్పుడు యెహోవా మహిమ మీకు కనబడుననెను. [7]మరియు మోషే అహరోనుతో ఇట్లనెను - నీవు బలిపీఠమునొద్దకు వెళ్లి పాపపరిహారార్థబలిని దహనబలిని అర్పించి నీ నిమిత్తమును**

**ప్రజల నిమిత్తమును ప్రాయశ్చిత్తముచేసి ప్రజల కొరకు అర్పణముచేసి, యెహోవా ఆజ్ఞాపించినట్లు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుము.**

ప్రజలు సమాజముగా కూడుకొనినప్పుడు, మోషే వారికి మరియు అహరోనుకు అదనపు హెచ్చరికలను ఇచ్చెను.

**వచనము 5.** నిర్గమకాండము చివరిలోని కొన్ని అధ్యాయములోనున్న మరియు లేవీయకాండము మొదటి కొన్ని అధ్యాయములలోనున్న అంశములను ఈ కధనము పునరావృతం చేస్తుంది: ప్రజలకు ఏమి చేయాలని చెప్పబడినదో దానిని వారు జరిగించిరి. **మోషే ఆజ్ఞాపించిన** అర్పణలన్నిటిని వారు **తీసుకొని** వాటిని **ప్రత్యక్షగుడారము యెదుటకు** వాటిని తెచ్చెను. అప్పుడు **సమాజమంతయు యెహోవా తరువాత** ఏమి చెప్పునో వినుటకు మరియు తమ యాజకుల ద్వార మందిరములో మొదట అర్పణలను జరిగించుటకు కూడుకొనిరి.

**వచనము 6. యెహోవా** వారికి **కనిపించులాగున యెహోవా ఆజ్ఞాపించినదానిని** విని విధేయత చూపాలని **మోషే** వారిని కోరెను. యాజకులు బలులను అర్పించుదురు కాని వాటిని చూచిన ప్రజలు ఆ దినమున చేయబడిన అర్పణలో వారును పాలిభాగస్తులమని తలంచవలెను.

**వచనము 7.** అప్పుడు మోషే **అహరోనుతో సమాజము యెదుట** ప్రత్యక్షంగా మాట్లాడి, ఇతర యజకులకు సహాయకంగా ఏమి చేయవలెనో అతనికి చెప్పెను. వారు మొదట వారి కొరకు అర్పణను అర్పించి తదుపరి **ప్రజల కొరకు** చేయవలెను. ఈ అర్పణలు **ప్రాయశ్చిత్తముగా** చేయవలెను. యాజకులు ప్రజల కొరకు అర్పణను చేయకమునుపు తమకొరకు ప్రాయశ్చిత్తముగా అర్పణను చేయాలి. దేవుని ప్రజలు ఆయనతో సరైన సంబంధం ఏర్పాటు చేసుకొనులాగున మరియు పాప ప్రాయశ్చిత్తముగా ఈ బలులను జరిగించాలి.

## యాజకుల కొరకైన అర్పణలు (9:8-14)

ఎనిమిదవ దినమున రెండు విధములైన అర్పణలు చేయవలెను. ఒకటి అధికారికంగా పనిచేస్తున యాజకుల కొరకు (9:8-14), మరొకటి ప్రజల కొరకు (9:15-21).

### పాపపరిహారార్థ బలి (9:8-11)

**[8]కాబట్టి అహరోను బలిపీఠము దగ్గరకు వెళ్లి తనకొరకు పాపపరిహారార్థ బలిగా ఒక దూడను వధించెను. [9]అహరోను కుమారులు దాని రక్తమును అతనియొద్దకు తేగా అతడు ఆ రక్తములో తన వ్రేలు ముంచి బలిపీఠపు కొమ్ములమీద దాని చమిరి బలిపీఠము అడుగున ఆ రక్తమును పోసెను. [10]దాని క్రొవ్వును ముత్రగ్రంథులను కాలేజముమీద వపను బలిపీఠముమీద దహించెను. అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను. [11]దాని మాంసమును చర్మమును పాళెము వెలుపల అగ్నితో కాల్చివేసెను.**

యాజకుల కొరకు మొదటి అర్పించబడిన అర్పణ పాపపరిహారార్థ అర్పణ.

**వచనము 8. అహరోను** తన కొరకు ఇతర యాజకుల కొరకు **పాపపరిహారార్థబలి** చేయగా, 4:3-12లో “అభిషిక్తుడైన యాజకుని” కొరకు సూచించబడిన నియమాలను అతడు దగ్గరగా అనుసరించాడు. అతడు అర్పణను **దూడను** వధించుట చేత ఆరంభించాడు. ప్రధాన యాజకుడు (సాధారణంగా యాజకులతో ఉండునట్లుగా) **అతని కొరకు అతడు** ఒక పాప పరిహారార్థబలి చేసే వరకు అతడు ఇతరుల పాపముల కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు అర్పణలు చేయలేడు. యాజకుని యొక్క పవిత్రత అనేది అతడు ఇతరుల కొరకు చేయు విజ్ఞాపన ప్రయోజనకరంగా ఉండుటకు అవసరం.

**వచనములు 9, 10. అహరోను యొక్క కుమారులు**, ప్రాయశ్చిత్తము అవసరమైన ఒక యాజకత్వమును సూచిస్తూ, అహరోను యొద్దకు **రక్తము** తెచ్చారు. అతడు దానిలో భాగమును **బలిపీఠము యొక్క కొమ్ములకు** పూసాడు.[5] మిగిలిన శేషమును **బలిపీఠము యొక్క అడుగున పోశాడు.** అన్ని పాప పరిహారార్థ బలుల కొరకు ఆజ్ఞలను పాటించుటలో, అతడు జంతువు యొక్క **క్రొవ్వు** భాగాలను **బలిపీఠముపై** దహించాడు. దూడను అర్పించుటలో, యాజకుడు **దేవుడు మోషేకు ఆజ్ఞాపించినట్లుగానే** చేశాడని పాఠకుడుకి నిశ్చయము.

**వచనము 11.** దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుచున్న యాజకులను నమ్మిన తరువాత, ఆ వాక్య భాగం పాపపరిహారార్థబలి యొక్క అగ్నిపై దహించబడని భాగములు **పాళెము వెలుపల అగ్నిచేత కాల్చబడునని** బయలుపరుస్తుంది. యాజకులు ఇతర పాపపరిహారార్థబలి యొక్క మాంసమును భుజించుటకు అనుమతించబడుదురు, గాని వారి పక్షముగా అర్పించబడిన పాపపరిహారార్థ బలి యొక్క **మాంసమును** వారు తినరు. వారి స్వంత పాపముల నుండి వారు లాభము పొందుటకు దేవుడు వారిని అనుమతించడు.

## దహన బలి (9:12-14)

**12అప్పుడతడు దహనబలి పశువును వధించెను. అహరోను కుమారులు అతనికి దాని రక్తము నప్పగింపగా అతడు బలిపీఠముచుట్టు దానిని ప్రోక్షించెను. 13మరియు వారు దహన బలిపశువుయొక్క తలను అవయవములను అతనికి అప్పగింపగా అతడు బలి పీఠముమీద వాటిని దహించెను. 14అతడు దాని ఆంత్రములను కాళ్లను కడిగి బలిపీఠముమీదనున్న దహనబలి ద్రవ్యముపైని దహించెను.**

యాజకులు చేసిన రెండవ అర్పణ తమకొరకు తాము ఒక దహన బలి చేయుట.

**వచనము 12.** ముందుగా పాపపరిహారార్థ బలితో అతడు చేసినట్లుగా, పశువును (ఒక పొట్టేలు) **వధించి** నప్పుడు అర్పణ తీసికొని వచ్చు వ్యక్తి యొక్క పాత్రను అహరోను ఊహించాడు. ఇతర యాజకులు, **అహరోను కుమారులు**, **రక్తమును** సేకరించి, బహుశా పరిగణించగల వేడుకతో **అతనికి అప్పగించిరి.** ఇప్పుడు ఒక యాజకునిగా పనిచేయుచు, అహరోను **దానిని బలిపీఠము చుట్టు ప్రోక్షించాడు.** మోషే ధర్మ శాస్త్రము క్రిందనున్న అనేక అర్పణల వలె, ఈ సందర్భములో ప్రక్షాళన లేక ప్రాయశ్చిత్తమునకు, రక్తము చిందించుట

అవసరము.

**వచనములు 13, 14.** దహన బలిని పూర్తి చేయటకు, యాజకులు పశువు యొక్క మాంసమును **ముక్కలుగా చేసి** వాటిని అహరోనుకు **అప్పగించెను.** అతడు వాటిని **దహనబలి బలిపీఠము ద్రవ్యముపై** దహించుటకు ఉంచాడు. అలాగే, అహరోను **ఆంత్రములను కాళ్లను కడిగిన** తరువాత, ఇవి పూర్తిగా దహింపబడుటకు **బలిపీఠముపై** ఉంచబడినవి.

**దహనబలి** "ప్రాయశ్చిత్తము"ను సాధించగా (1:4), స్పష్టముగా దాని ప్రాథమిక ప్రత్యేకత దేవునికి అర్పించు వానియొక్క ప్రతీకాత్మక సమర్పణ చేరియుంటుంది. అర్పించబడుటకు పశువును తీసికొని వచ్చిన వాడు దానిపై అతని చేతులుంచాలి, అప్పుడు పశువు అంతయు అగ్ని చేత దహించబడాలి. ఆరాధికుడు దేవునికి తననుతాను సమర్పించుకొనుచున్నట్లు ప్రతీకాత్మకంగా ఇది దేవునికి సంపూర్ణముగా ఇవ్వబడినది. ఈ సందర్భములో, పాపపరిహారార్థబలి చేత పాపముల యొక్క క్షమాపణ పొందిన తరువాత, యాజకులు ఈ దహనబలి ద్వారా ప్రతీకాత్మకంగా వారినివారు దేవునికి సమర్పించుకొన్నారు.

## ప్రజల కొరకు అర్పణలు (9:15-21)

యాజకుల కొరకు ఈ అర్పణల తరువాత, యాజకులు ప్రజల కొరకు అర్పణలు చేశారు. అలా చేయుటలో, వారు దేవుడు వారిని పిలిచినదానిని ఉద్యోగరీత్యా ఆరంభించారు.

### పాపపరిహారార్థబలి, దహనబలి, మరియు నైవేద్యము (9:15-17)

**15అతడు ప్రజల అర్పణమును తీసికొని వచ్చి ప్రజలు అర్పించు పాప పరిహారార్థబలియగు మేకను తీసికొని వధించి మొదటి దానివలె దీనిని పాప పరిహారార్థబలిగా అర్పించెను. 16అప్పుడతడు దహనబలి పశువును తీసికొని విధి చొప్పున దాని నర్పించెను. 17అప్పుడతడు నైవేద్యమును తెచ్చి దానిలోనుండి చేరెడు తీసి ప్రాతఃకాలమందు చేసిన దహనబలిగాక బలిపీఠముమీద తీసిన దానిని దహించెను.**

ఎనిమిదవ దినమున అహరోను ప్రజల కొరకు మూడు ప్రధాన రకాల అర్పణలను అర్పించాడు.

**వచనము 15.** రచయిత గత కొన్ని వచనముల అంశమునకు మరియు ఈ వాక్య భాగం యొక్క అంశమునకు ఒక వ్యత్యాసం చేశాడు. అతడు అహరోను తన కొరకు చేసికొనిన అర్పణలను వర్ణిస్తున్నాడు (9:7); కాని ఇక్కడ అతడు అహరోను **ప్రజల కొరకు** చేసిన - మరియొక మాటలలో, **ప్రజల యొక్క** అర్పణలను గూర్చి చెప్పడం ప్రారంభించాడు. అహరోను తానే **పాపపరిహారార్థబలియగు మేకను తీసికొని వధించి**, పాపము కొరకు దానిని అర్పించుచున్నాడు. **మొదటిదానివలె** అనే పరిభాష ప్రజల కొరకు పాపపరిహారార్థబలి యాజకుల కొరకు పాపపరిహారార్థబలి విధముగానే ఉంటుంది. పాపపరిహారార్థబలి యొక్క లక్ష్యం క్షమాపణ. అది అర్పింపబడిన తరువాత, ప్రజలు

దేవుని యెదుట నిలిచి వారి పాపములను శుద్ధి చేసికొనిరి.

**వచనము 16.** అప్పుడు ప్రజల పక్షమున ఒక **దహనబలి** చేయబడినది; అహరోను "ఒక దూడను ఒక గొర్రెపిల్లను" అర్పించాడు (9:3). ఒకవేళ యాజకుల కొరకు దహనబలి అవి దేవునికి ఇవ్వబడినట్లు సూచిస్తే, ప్రజల కొరకు దహనబలి వారు కూడ అలాగే దేవునికి ఇచ్చినట్లు చూచుటకు కారణమవ్వాలి. వారు దేవునికి పరిశుద్ధమై యుండాలి.

**వచనము 17.** అహరోను అలాగే అది కలిగియున్న వివరణలు ఇవ్వబడకపోయినప్పటికీ, ఒక నైవేద్యము అర్పించాడు. అతడు **దానిలోనుండి చేరెడు తీసి**, లేవీయకాండము 2లో కనబడు నిబంధనల ప్రకారము, దానిని సూచిస్తు, బలిపీఠము యొక్క అగ్నిపై అర్పించుటకు అర్పణ యొక్క ఒక "జ్ఞాపకార్థ భాగమును" అతడు తీసికొన్నాడు. సాధారణంగా నైవేద్యము ఇతర అర్పణలతో కలిపి, దానికి అనుబంధంగా నున్న అర్పణ యొక్క ఉద్దేశమును సాధించుటకు సహాయపడుటకు చేయబడుతుంది. ఈ సందర్భములో, పాపపరిహారార్థబలిని, దహనబలిని, మరియు సమాధానబలిని దానితో కలిగియున్నవాటిని బలోపేతం చేయుటకు ఉద్దేశించబడినది.

**ప్రాతఃకాలమందు చేసిన దహనబలిగాక** అనే వాక్యము కొంచెము నిగూఢమైనది. సంఖ్యాకాండము 28:1-4లో మాట్లాడబడిన ఉదయకాలపు సాయంకాలపు బలులు ముందుగా చేయుటకు ఆరంభించిన దానిని సూచిస్తుంది, గాని లేవీయకాండము 9 యొక్క సంఘటనలు జరుగక ముందు ప్రతిదిన అర్పణలు ప్రారంభించబడి యుండవచ్చు అన్నట్లు కనబడుటలేదు. ఒక వివరణ ఏమిటంటే "ప్రాతఃకాలమందు దహనబలి" (Tamid అని పిలువబడిన) ముందుగానే ఆరంభించబడినది. అది అహరోను మరియు అతని కుమారులు వారములో ప్రత్యక్ష గుడారము ఆవరణలో వారు గడిపినప్పుడు చేయు బలులలో ఒకటి కూడ అయివుండవచ్చు.[6] యూదులైన పండితులు ఈ "ప్రాతఃకాల దహనబలి" ఆ దినమున ముందుగా అర్పింపబడిన బలులను సూచించునని చెప్పారు.[7]

## సమాధాన బలులు (9:18-21)

**[18]మరియు మోషే ప్రజలు అర్పించు సమాధానబలిరూపమైన కోడెదూడను పొట్టేలును వధించెను. అహరోను కుమారులు దాని రక్తమును అతనికి అప్పగింపగా అతడు బలిపీఠము చుట్టు దానిని ప్రోక్షించెను. [19]మరియు వారు ఆ దూడ క్రొవ్వును మేకక్రొవ్వును క్రొవ్విన తోకను ఆంత్రములను కప్పు క్రొవ్వును మూత్ర గ్రంథులను కాలేజముమీది వపను అప్పగించిరి. [20]బోరలమీద క్రొవ్వును ఉంచిరి. అతడు బలిపీఠముమీద ఆ క్రొవ్వును దహించెను. [21]బోరలను కుడి జబ్బను యెహోవా సన్నిధిలో అల్లాడించు అర్పణముగా అహరోను అల్లాడించెను అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను.**

అహరోను తరువాత ఇశ్రాయేలు సమాజము పక్షముగా సమాధాన బలులు అర్పించాడు.

**వచనము 18. సమాధాన బలి యొక్క అర్పణ** దేవునికి అవసరమైన రెండు

జంతువులను అహరోను వధించుట చేత ఆరంభమైనది (**కోడెదూడ** మరియు **పొట్టేలు**). ఆ ఆచారము **అహరోను కుమారులు** పశువుల **రక్తమును** అతనికి అప్పగించుటతో కొనసాగించబడినది. అప్పుడు అతడు **దానిని బలిపీఠము చుట్టు ప్రోక్షించును**.

**వచనములు 19-21.** దహనబలి యొక్క అర్పణతో ఉన్నట్లు, జంతువుల యొక్క **క్రొవ్వు** భాగములు **బలిపీఠము** యొక్క అగ్నిపై దహించబడినవి (9:19, 20). అయితే, **బోరలను కుడి జబ్బను యెహోవా సన్నిధిలో అల్లాడించు అర్పణముగా** తేబడినవి (9:21). ఇవి యాజకుని యొక్క భాగములు; అవి ఒక ఆచారములో "అల్లాడించి" లేక హెచ్చింపబడి అవి దేవునికి ఇవ్వబడినవని సూచిస్తాయి. అర్పణ తరువాత, యాజకులకు చెందిన ఆ భాగములు వారి చేత భుజింపబడతాయి. సమాధాన బలులు రెండు ఆచరింపబడి దేవునితో సమాధానమును మనుష్యుల మధ్య సమాధానము కోరును, ఈ అర్పణ దేవునితో అలాగే ఇశ్రాయేలు ప్రజల యొక్క ప్రజలతో ఒకరితో ఒకరు కలిగియున్న ఇశ్రాయేలు యొక్క సహవాసమును వివరించుటకు ఉద్దేశించబడినది. ఒక భావనలో, దేవుడు, బలిపీఠము మీద దహించబడిన సమాధాన బలి యొక్క భాగమును "భుజించాడు." మిగిలిన శేషము ప్రజల చేత (ఈ సందర్భములో, యాజకులచేత) ఒక సహవాస భోజనముగా, దేనిలోనైతే, దేవుడు పాలిభాగస్తుడని, ఇశ్రాయేలు నమ్మెనో అది భుజింపబడినది.

ఈ సమయములో, ఈ మధ్యనే పూర్తియైన ప్రత్యక్ష గుడారములో ఒక క్రమ అర్పణలను పూర్తిచేస్తూ, యాజకులు అధికారముగా ప్రతిష్ఠించబడిరి. వారు ఈ క్రిందివాటిని చేశారు: ప్రజలు క్షమించబడులాగున, ఒక పాపపరిహారార్థబలి; దేవునికి వారి మనఃపూర్వక సమర్పణను వ్యక్తీకరిస్తు, ఒక దహనబలి; సాధారణ క్షేమము సంపన్నత, అనగా వారు సమాధానము యొక్క దీవెనలో ఆనందించులాగున, సమాధాన బలులు.

## ఫలితములు: యెహోవా యొద్దనుండి ఆశీర్వాదములు (9:22-24)

**22అప్పుడు అహరోను పాపపరిహారార్థబలిని దహనబలిని సమాధానబలిని అర్పించి, ప్రజలవైపునకు తన చేతులెత్తి వారిని దీవించిన తరువాత దిగివచ్చెను. 23మోషే అహరోనులు ప్రత్యక్షపు గుడారములోనికి పోయి వెలుపలికివచ్చి ప్రజలను దీవింపగా యెహోవా మహిమ ప్రజలకందరికి కనబడెను. 24యెహోవా సన్నిధినుండి అగ్ని బయలు వెళ్లి బలిపీఠము మీద నున్న దహనబలిద్రవ్యమును క్రొవ్వును కాల్చి వేసెను; ప్రజలందరు దానిని చూచి ఉత్సాహధ్వనిచేసి సాగిలపడిరి.**

వచనములు 22 నుండి 24 ప్రతిష్ఠత యొక్క ఎనిమిదవ దినము యొక్క సందర్భమును ముగిస్తుంది. ఆ రోజు అర్పణలు వేడుకల యొక్క ముగింపునకు దారితీశాయి.

**వచనము 22.** నూతనముగా పరిశుద్ధపరచబడిన ప్రధాన యాజకుడు, **అహరోను**, సమాజమును ఆశీర్వదించాడు.

అర్పణలు చేయబడిన తరువాత, యెహోవాకు అర్పింపబడిన ఈ అర్పణల ద్వారా

కలిగిన ఆశీర్వాదములను అహరోను అతడు **ప్రజలవైపునకు తన చేతులెత్తి వారిని దీవించుట** చేత వ్యక్తీకరించాడు. బైబిలులో అలాంటి దీవెనల వెనుక ఆలోచన కేవలం దీవించబడిన వారిపై నున్న ఆత్మీయ మతసంబంధముగా మానవుడు చర్చించేవి కాదు; అయితే, విషయమేమిటంటే ఒకరు దేవుని ప్రజలను దీవించమని అడుగుచున్నారు. Jacob Milgrom, "దేవుని సన్నిధి వారితో ఉన్నదని ప్రజల యొక్క ఆశీర్వాదం అనేది అహరోను ఉద్యోగము [నిర్గమ. 20:24; 1 రాజులు 8:55-61]"[8] అని చెప్పాడు. దేవుని యొక్క అభిషిక్తుడైన ప్రధాన యాజకునిగా అతని యొక్క పాత్రను బట్టి, మరిముఖ్యముగా అతని యొక్క పవిత్రపరచబడిన స్థితిని బట్టి, అహరోను యొక్క మధ్యవర్తిత్వ ప్రార్థన యొక్క దీవెనలు ఖచ్చితముగా ఆలకించబడతాయి.

ఈ సందర్భములో అహరోను ఏమి చెప్పాడో ఎవరికీ తెలియదు, కాని సంఖ్యాకాండము 6:24-26లో చెప్పబడిన వాటికి అతని మాటలు సమాంతరముగా ఉండే అవకాశము ఉన్నది:

> యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక; యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక; యెహోవా నీమీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక.

**వచనములు 23, 24.** దేవుడు తనకుతానే ప్రత్యక్ష గుడారము మరియు యాజకత్వము యొక్క తన అంగీకారమును సమాజమునకు తన మహిమను ప్రత్యక్ష్యపరచుట ద్వారా ప్రదర్శించాడు.

దేవుని మహిమ యొక్క ప్రత్యక్షత ముందుగా మోషే అహరోను ప్రత్యక్ష గుడారము లోనికి ప్రవేశించుట ద్వారా జరిగినది. ఈ వివరణ ప్రధాన యాజకుని యొక్క కార్యాలయము లోనికి అహరోను నిజముగా ఆరంభించెనని ఉదహరించుటకు జతచేయబడి యుండవచ్చు. మోషే ప్రత్యక్ష గుడారములోనికి దాని సంపూర్ణమైనప్పుడు ప్రవేశించాడు; పరిశుద్ధత కార్యక్రమాలు జరుగుచున్నప్పుడు అతడు ఒక యాజకునిగా పనిచేయుచున్నాడు. అహరోను అప్పటికి తనకుతాను గుడారములోనికి ప్రవేశించలేదు. ఆ గుడారములో ఒక ప్రధాన యాజకునిగా అతని యొక్క అత్యంత ప్రత్యేకమైన పనిని అతడు చేయవచ్చు. (అలాగే, ఇతర యాజకులు ప్రత్యక్ష గుడారములోపల వారి యొక్క అత్యంత ప్రాముఖ్య బాధ్యతలు నిర్వర్తించుదురు.) అతడు అందువలన దానియొక్క లోపల పరిచయం చేయబడవలసియున్నది; మరియు సమాజము అతడు (అతని కుమారులు) పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించు ఒక హక్కు కలిగియున్నారనే వాస్తవమునకు సాక్ష్యమివ్వవలసిన అవసరమున్నది. పర్యవసానముగా, **మోషే అహరోనులు ప్రత్యక్షపు గుడారములోనికి పోయిరి.**

మోషే అహరోనులు ఎంతసేపు ప్రత్యక్షపు గుడారములో ఉన్నారో దాని గూర్చి ఏమియు చెప్పబడలేదు. కొందరు దానిని ఊహించారు, వారు అక్కడ ఉంటుండగా, మోషే (ప్రవక్త, న్యాయాధిపతి మరియు దేవుని యొక్క ప్రతినిధి) అహరోనుకు దేవుడు అతని నుండి ఆశించునది ప్రత్యక్ష గుడారమును గూర్చి ఇతర యాజకులను గూర్చి మరింత సూచించాడు. మరియొక అవకాశం వారు దేవునితో సంభాషిస్తూ ఆరాధిస్తూ ఇద్దరు కలిసి సమయము గడిపియుండవచ్చు.

ఆ ఇద్దరు నాయకులు బయటకు వచ్చినప్పుడు, **వారు ప్రజలను దీవించారు.** ఈ సమైక్య దీవెన ద్వారా, ఇశ్రాయేలీయులు వారు సాక్ష్యమిచ్చుచున్న యాజకత్వ కార్యకలాపాలలో మార్పు వ్యక్తిగత శత్రుత్వం లేక స్వార్థపూరిత గమ్యముతో కలిసియుండలేదనే వాస్తవము చేత వారు ఆకట్టుకొనియున్నారు. అహరోను, బలవంతముగా లేక దొంగతనముగా, ఒక యాజకునిగా పనిచేయు ఒక హక్కును మోషే నుండి దొంగిలించలేదు. దీనికి విరుద్ధముగా, ఇద్దరు సహోదరులు యాజకత్వములోని ఈ మార్పులో ఐక్యముగా ఉన్నారు; మరియు వారు వారి ఐకమత్యమును సమాజమును కలిసి దీవించుట చేత స్పష్టము చేశారు.

ఆ సమయములో, ఆయన వాగ్దానము నెరవేర్చుటలో, **యెహోవా మహిమ ప్రజలకందరికి కనబడెను.** 9:4, 6లో ఆయన తనకు అవసరమైన బలులను ఒకవేళ ప్రజలు చేస్తే వారికి “కనబడునని” ఆయన చెప్పాడు. రచయిత “యెహోవా మహిమ కనబడెను”గాని “యెహోవా స్వయంగా కనబడలేదు” అని కాదు అని చెప్పుటలో జాగ్రత్తపడినట్లు కనబడుతుంది. ఈ వివరణ ఏ నరుడు కన్నులతో దేవుని చూడజాలడు (నిర్గమ. 33:20) అనే పాత నిబంధన భావముతో ఏకీభవిస్తుంది. “యెహోవా యొక్క మహిమ” అనేది దేవుడు ముందు ఆయనకు ఆయన ప్రజలకు తెలియపరచిన మేఘము అగ్ని చేత సూచించబడవచ్చు (నిర్గమ. 13:21; 16:10; 40:34 చూడుము). “యెహోవా యొక్క మహిమ” ప్రత్యక్షత వెంటనే పరలోకము నుండి **అగ్ని ని** వెంబడించి లేక బయలువెళ్లి **బలిపీఠము మీద** అర్పణలను **కాల్చివేసెను.**[9]

ఈ సంఘునట పాఠకుడికి ఇతర సందర్భములను గూర్చి, దానిని గమనించిన వారికి, జ్ఞాపకము చేయుటకు ఉద్దేశించబడినదని గుర్తుకుతెస్తుంది. ఇశ్రాయేలీయులు ఖచ్చితముగా సీనాయి పర్వతము మీద ఆయన శక్తిని మహిమను ప్రదర్శించిన దేవుడని, మరియు సంపూర్తి చేయబడిన ప్రత్యక్ష గుడారముపై ఆయన మహిమను ప్రకాశించునట్లు చేసిన వాస్తవము చేత భయపెట్టబడి (నిర్గమ. 40:34), ఇప్పుడు పరిశుద్ధపరచబడిన యాజకత్వము మరియు ప్రత్యక్ష గుడారము యొక్క దైవిక ఆమోదము ఇచ్చుచున్నాడు.[10]

ఈ సందర్భములో దేవుని యొక్క మహిమను కనుపరచుటలో ఆయన యొక్క ఉద్దేశము ఏమిటి? R. K. Harrison దేవుని యొక్క సన్నిధి “అప్పుడే ముగించబడిన వేడుకల యొక్క పరిశుద్ధతకు ఒక దృశ్యరూపకమైన ఆమోద ముద్ర” జతచేసినదని ఆలోచించాడు.[11] Clyde M. Woods దానిలో యెహోవా యొక్క అంగీకారమును చూశాడు: “ఈ శక్తి యొక్క వ్యక్తీకరణ చేత యెహోవా ఇశ్రాయేలునకు అర్పణలు మరియు అర్పణలు చేయుట ద్వారా దానియొక్క సేవను ప్రారంభించిన యాజకత్వము రెండింటి యొక్క అంగీకారమును స్పష్టముగా ప్రదర్శించాడు.”[12]

**వచనము 24.** దేవుని సన్నిధి యొక్క శక్తివంతమైన ప్రత్యక్షతను చూసిన, **ప్రజలు** ఉత్సాహధ్వని చేసి సాగిలపడి ప్రతిస్పందించారు. వారి స్పందన సంతోషమును కలిగియుండి, దేవుడు వారిని ఎరిగి ఆయన మహిమను వారికి చూపించుట ద్వారా వారికి కటాక్షము చూపెననే జ్ఞానము నుండి ఫలితమిచ్చినది. అది భయమును భ్రాంతిని కలిగియున్నది ఎందుకంటె వారి సన్నిధిలో నున్న దేవుడు ఒక “దహించు అగ్ని” (నిర్గమ. 24:17; ద్వితీ. 4:24; 9:3; హెబ్రీ. 12:29 చూడుము). స్పష్టముగా, ఆయన

ఎన్నుకొనిన ఎవరినైనా లేక దేనినైనా ఆయన నాశనము చేయగలడు. అందువలన, వారు బహుశా ఆనందముతో, **ఉత్సాహధ్వని** చేసి, భయభ్రాంతులతో **సాగిలపడిరి** ఎందుకంటె వారు సమస్త భూమి యొక్క దేవుని సన్నిధిలో ఉన్నారు.

## అన్వయము

### ఇతరులను దీవించుట (అధ్యా. 9)

లేవీయకాండము 9లో, అహరోను, మరియు అప్పుడు అహరోను మోషే దేవుని యొక్క ప్రజలను దీవించారు. ఈ దీవెనలు అనుమానము లేకుండ ఇశ్రాయేలీయుల పట్ల కటాక్షము చూపి, వారిపై ఆయన కృపను క్రుమ్మరించమని అడిగారు. అహరోను దేవుని చేత ఏర్పరచబడిన మరియు అభిషిక్తుడైన ప్రధాన యాజకుడు అయినందు వలన, ప్రజలు అతని యొక్క విజ్ఞాపన ప్రార్థన వారి కొరకు ప్రభావితముగా ఉండునని నమ్మగలరు.

ధర్మశాస్త్రము క్రిందనున్న యాజకులు ప్రజలను దీవించు ప్రత్యేకమైన అధికారము మరియు బాధ్యత ఇవ్వబడియున్నారు (సంఖ్యా. 6:22-27). ఈ క్రైస్తవ యుగములో, క్రైస్తవులందరు యాజకులే; అందువలన, అందరికి ఇతరులను దీవించు ఆధిక్యత యున్నది. అనగా, మనమందరము ఇతరులు కాపాడబడి, వారిని రక్షించి, వారు సంపన్నులగులాగున దేవునికి ప్రార్థన చేయగలము. "దేవుడు నిన్ను దీవించును" అనే మాటలు క్రొత్త నిబంధనలో కనుగొనబడవు, గాని క్రైస్తవులు ఇతరులను దీవించమని దేవుని అడుగుటలో ఏ తప్పు లేదు.

"దేవుడు నిన్ను దీవించును" అని సులువుగా ఇతరులకు చెప్పుటకంటె శ్రేష్ఠమైనది మనము జీవించు విధానము ద్వారా ఇతరులను దీవించుటకు మనము చేయగలిగినంత చేయడం. దేవుడు మొదటిగా అబ్రాహామును పిలిచినప్పుడు, ఆయన అతనికి, "నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు" అని చెప్పాడు (ఆది. 12:2). అబ్రాహాము ఆశీర్వదించబడాలి, కాని అలాగే ఒక ఆశీర్వాదముగా ఉండాలి! అయినా కూడ, వారు తరచుగా మరచిపోయే ఒక వాస్తవము - ఇశ్రాయేలు దేశము సమస్త దేశములకు ఒక ఆశీర్వాదముగా ఉండుటకు దేవునిచేత ఆశీర్వదించబడినది.

మనము క్రైస్తవులుగా ఇతరులకు ఆశీర్వాదముగా ఉండుటకు ఆశీర్వదించబడ్డాము. క్రీస్తు యొక్క ఒక అనుచరుడు ఆ గురిని ఒక నమ్మకమైన క్రైస్తవ జీవితము జీవించుట ద్వారా, ఒక మంచి పౌరునిగా ఉండుట ద్వారా, ఒక మంచి మంచి యజమాని లేదా ఉద్యోగిగా ఉండుట ద్వారా, ఒక మంచి కుటుంబ సభ్యునిగా ఉండుట ద్వారా, ఒక ఫలించు సంఘు సభ్యునిగా ఉండుట ద్వారా సాధించవచ్చు. మనము ఉదారముగా, కరుణ కలిగి, మర్యాదపూర్వకముగా, దయగలిగి, ఉత్సాహముగా, ప్రేమించుచు, నీతిగా ఉండుటకు పోరాడాలి. అలా జీవించుట ద్వారా, లోకమునకు గొప్ప దీవెనలు మనము తీసికొనిరాగలము!

"దేవుడు నిన్ను దీవించును" అని చెప్పడం సులువు. ప్రజలు మన సన్నిధి ద్వారా

దీవించబడ్డారు అని వారు తెలిసికొను ఒక విధానములో జీవించుట మరింత కష్టము.

---

సూచనలు

[1]నిర్గమకాండము 29:35-37లో దీనికి సంబంధించిన సందర్భమును చూడుము. [2]ఈ సందర్భములో, అది ఆధునిక సంఘటనలైన ఒక ఓడను ప్రారంభించుట, ఒక దుకాణము తెరచుట, లేక ఒక సమాజము లేక పార్లమెంటు యొక్క మొదటి కూడిక వంటివాటితో పోల్చవచ్చు. [3]ఒక దహనబలికి ఆరాధికుడు ఏమి తీసికొని రావలయునో ధర్మశాస్త్రము చెప్పలేదు, ఒకవేళ "మందలో నుండి" ఒక పశువు అయితే, అది మగ పశువు అయివుండాలి అని మాత్రమే చెప్పబడినది (1:10). ఒక పొట్టేలు స్పష్టముగా ఈ ప్రమాణము కలిగియుండగలదు. [4]R. K. Harrison "వచనములు 2 మరియు 3 కేవలము ఒక దూడ అర్పణ కొరకు సూచించబడిన బలి సుంకముగా కలిగియున్నది" అని సూచించాడు. (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 104.) [5]ఈ సమయములో, ఈ అధ్యాయములో పాటించబడిన ఆచారము లేవీయకాండము 4లో ప్రధాన యాజకుని కొరకు పాపపరిహారార్థబలికి సంబంధించి కనుగొనబడిన సూచనలకు వ్యత్యాసముగా ఉంది. అక్కడ ప్రధాన యాజకుడు ప్రత్యక్ష గుడారములోనికి కొంచెము రక్తము తీసికొనివెళ్లి (గుడారము) "యెహోవా సన్నిధిని, పరిశుద్ధ మందిరము అడ్డతెర యెదుట" దానిని ప్రోక్షించాలి (4:5, 6); ఈ సందర్భములో, అతడు ప్రత్యక్ష గుడారము లోనికి ప్రవేశించలేదు, గాని గుడారము వెలుపల నున్న బలిపీఠమునకు రక్తమును చమిరాడు. ఈ సందర్భములో, ఎందుకు, ప్రధాన యాజకుడు గుడారములోనికి వెళ్లలేదు? బహుశ ఈ దినము యొక్క అర్పణలు పూర్తియైన తరువాత వరకు అతడు పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించకూడదు. ఆ సమయములో, అహరోను మోషేతో కలిసి గుడారములోనికి వెళ్లాడు (9:23). [6]John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 (Dallas: Word Books, 1992), 123. [7]ఈ సాధ్యతను వివరించిన తరువాత, Baruch A. Levine "*'olat ha-boker* నకు ఒక అర్థమును ఇచ్చుట ప్రశ్నార్థకము [హెబ్రీ వాక్యము 'ప్రాతఃకాల దహనబలి' అని అనువదించబడినది] ఈ సందర్భములో ప్రతిచోట దాని అర్థము నుండి అది వ్యత్యాసముగా ఉంటుంది" అని వ్రాశాడు (Baruch A. Levine, *Leviticus*, The JPS Torah Commentary [Philadelphia: Jewish Publication Society, 1989], 57.) మరియొక చిత్రము "ఒక అస్థిరత్వము" అనే వాక్యము కావచ్చు ఒక రెండవ సంపాదకుని చేత ఈ సమయములో చేయబడిన అర్పణ ప్రాతఃకాల అర్పణలతో పాఠకునికి తెలిసినవిగా జతచేయబడినవి. (Roland J. Faley, "Leviticus," in *The Jerome Biblical Commentary*, vol. 1, *The Old Testament*, ed. Raymond E. Brown, Joseph A. Fitzmyer, and Roland E. Murphy [Englewood Cliffs, N.J.: Prentice-Hall, 1968], 73.) [8]Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 74. [9]ఒకరు ఎందుకు అని ప్రశ్నించవచ్చు, ఒకవేళ అర్పణ ముందుగా అర్పింపబడితే, ఈ అద్భుతమైన అగ్నిచేత ఆ అర్పణలలో మిగిలినవి ఏవైనా కాల్చబడాలి. బహుశ, ఈ ప్రశ్నకు సమాధానం బలిపీఠము మీద ముందుగానే అర్పణలు ఉంచబడి దానిపై దహించబడుచున్నవి (లేక కాలి పొగవచ్చు), గాని దేవుని నుండి వచ్చిన అగ్ని వాటిలో మిగిలిన వాటిని దైవిక శక్తి యొక్క ఒక అద్భుతమైన ప్రదర్శనలో కాల్చివేసినది. తరువాత సమయములో, ఎలీషా యొక్క ప్రార్థన ఫలితముగా బలిపీఠము మీద ఉంచబడిన అర్పణలు పరలోకము నుండి అగ్ని కాల్చివేసినది (1 రాజులు 18:30-40). [10]R. Laird Harris ఒక విభిన్న దృశ్యరూపము నుండి, నిర్గమకాండము 40:34లో మాట్లాడబడిన దేవుని యొక్క ప్రత్యక్షత లేవీయకాండము 9:23లో వివరించిన విధముగానే సూచిస్తు, వ్యక్తీకరించాడు. నిర్గమకాండము 40లో ప్రత్యక్ష గుడారము సంపూర్తి యొక్క ఆయన ఆమోదమును ఒకవేళ దేవుడు చూపించాడు అని అతడు కారణం చూపాడు.

లేవీయకాండము 9లో మరల అతడు అలాగ చేయవలసిన అవసరం లేదు. Harris హెబ్రీ బైబిలు యొక్క మొదటి ఐదు గ్రంధాలు యొక్క ఈ భాగము కఠిన కాలక్రమానుసారం నిర్గమకాండము 40:29లో ఒక దహనబలి మరియు నైవేద్యము యొక్క అర్పణలు ప్రత్యక్ష గుడారము యొక్క పరిశుద్ధతకు ముందుగా వాదించబడుతుంది. ఈ చిత్రము ప్రకారము, లేవీయకాండము 8 మరియు 9 యొక్క సంఘటనలు నిర్గమకాండము 40:34లో యెహోవా ప్రత్యక్షతకు ముందు జరిగినవి, మరియు కేవలం దేవుని యొక్క ఒక ప్రత్యక్షత ప్రత్యక్ష గుడారము యొక్క సంపూర్తికి ప్రతిష్ఠకు సంబంధించియున్నది. (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 564-65.) ఈ చిత్రము ఒకేవిధముగా కనబడదు. దేవుడు తన మహిమను కనపరచుట యొక్క అవసరత ప్రత్యక్ష గుడారము సంపూర్తి చేయబడినప్పుడు అలాగే యాజకత్వము పరిశుద్ధపరచబడినప్పుడు రెండుసార్లు ప్రదర్శించవలసినది. నిర్గమకాండము 40:29 యొక్క అర్పణలు ప్రత్యక్ష గుడారము పూర్తియైన తరువాత అర్పింపబడవచ్చు కాని యాజకత్వము పరిశుద్ధపరచబడక ముందు జరగాలి.

[11]Harrison, 104. [12]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 23.